
మౌలిక సదుపాయాలే లక్ష్యం



మంత్రి సీతక్క

వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 16 నవంబరు, 2026 | పేజీలు :06

నాటు సారాపై ఉక్కుపాదం

17 టీంలతో స్పెషల్ డ్రైవ్

నాటు సారాను అరికట్టడమే లక్ష్యం

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి



ప్రజాపక్షం/తొర్రూరు : నాటు సారాను అరికట్టడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి అన్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లోను డ్రైవ్ టీముల పర్యవేక్షణను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ అంజన్‌రావు, వరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ దత్త రాజ్‌గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ కె.నవీన్‌కుమార్, ఈఎస్ కరంచంద్‌లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అవినాష్ మహంతి మాట్లాడుతూ మారు మూల ప్రాంతాల్లో అక్కడక్కడ తయారవుతున్న నాటు సారాను పూర్తి స్థాయిలో అరికట్టడమే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ టీంలు ముందుకు సాగుతున్నాయన్నారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా నాటు సారాతో పాటు కల్తీ కల్లుకు వినియో గించే పదార్థాలపై దాడులను ముమ్మరం చేస్తున్నామ న్నారు. నాటు సారాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా టీంలు దాడులు నిర్వహిస్తున్నాయని చెప్పారు. దుకా ణాల్లో బెల్లం, పంచదార కొనుగోలు చేస్తే ఎక్సైజ్ టీంలు పట్టుకుంటున్నారని భావించిన తండావాసులు నాటు సారా తయారీకి ఏకంగా ఆన్‌లైన్‌లో కేకులు, ఇతర పదా ర్థాలు వినియోగించే పంచదార వంటి పదార్థమైన డ్రాయిస్ట్ పదార్థాన్ని తెప్పించి నాటు సారా తయారీకి ప్రారంభించారు. ఈ విషయాన్ని గుర్తించిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి మహబూబాబాద్, తొర్రూరులో నాటు సారాపై దాడులు నిర్వహించడానికి హైదరాబాద్‌లోని నాలుగు స్టేట్ టాస్క్ ఫోర్స్‌లతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలు, డిటిఎఫ్ టీంలతో కలిసి స్థానికంగా ఉన్న ఎక్సైజ్ టీంలు, స్థానిక పోలీసులతో కలిసి 17 టీంలను రెండు రోజుల పాటు 42 గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆన్‌లైన్‌లో తెప్పిస్తున్న డ్రాయిస్ట్‌తో తయారు చేసిన ద్రావకాన్ని నాటుసారా తయారీ ప్రాంతాల్లో కాకుండా నిలువ చేయడానికి పంట పొలాలను, పత్తి చేనులను, మిరప చేనుల్లో దాచిపెట్టి కొద్ది కొద్దిగా నాటుసారాను తయారు చేసి అమ్మకాలు చేస్తున్న సమాచారాన్ని ఎక్సైజ్ పోలీసులు గుర్తించారని తెలిపారు. పొలాలు, చేనుల్లో దాచిపెట్టిన ద్రావకాన్ని పారబోసి నిందితులను అదుపు లోకి తీసుకొని కేసులు నమోదు చేయడం జరిగింద న్నారు. రెండు రోజుల పాటు మహబూబాబాద్, తొర్రూరు మండలాల్లో 17టీంలు 42 గ్రామాల్లో దాడులు నిర్వహించాయ న్నారు. ఈ దాడుల్లో 64 కేసులు నమోదు చేసి 36 మందిని అరెస్టు చేసి 40 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. తయారైన 217 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా వినియోగించే పాన కాన్ని 9450 లీటర్ల ద్రావకాన్ని పారబోశారు. 565 కేజీల బెల్లం, 25కిలోల ఆలమును, ఆరు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.



నిత్యావసర ధరలు పైపైకి

వివరాలు మెయిన్‌లో...

సామాన్యులకు 'చుక్కలు'!



వివరాలు మెయిన్‌లో...

ద్రా పద్ధతిలో ఇండ్ల పంపిణీ

'మెడికల్' కార్మికుల సమస్యలు పరిష్కరించండి



వివరాలు మెయిన్‌లో...

కష్టాల్లో ఉన్నా.. సంక్షేమాన్ని వదలం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



వివరాలు మెయిన్‌లో...

ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాపక్షం/గార్ల ; మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక సమీపంలో నిర్మించనున్న అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నేడుశంకుస్థాపన చేయనున్నట్లు, శ్రీ ధర్మశాస్తా దేవాలయం ట్రస్ట్ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ఈ కార్యక్రమం ఘనంగా జరగనున్నట్లు తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,స్థానిక సర్పంచ్ బానోత్ పార్వతీ, తహశీల్దార్‌శారద,ఎంపిడిఒమంగమ్మ, మండల అధికారులు పాల్గొంటారని కమిటి సభ్యులు తెలిపారు. అయ్యప్ప స్వామి భక్తులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బాల్ బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షుడిగా గూట్ల తిరుపతి



ప్రజాపక్షం/చిట్యాల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గూట్ల తిరుపతి ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన జిల్లా కమిటీ ఎన్నికల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర పరిశీలకుడు తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఒలింపిక్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడల అధికారి(డివైఎస్ఓ), జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా ఈర్ల స్వామి, మోత్కుపల్లి బుచ్చిరెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, ఎండి అమ్జెద్, ప్రధాన కార్యదర్శిగా జి సాంబయ్య, సంయుక్త కార్యదర్శులుగా కంచర్ల కుమారస్వామి, క్రిశంకర్, కొలిపాక కిషన్, కోశాధికారి ఎం రవీందర్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా ఎం చిరంజీవి, కంచర్ల సతీష్, యు రాజు, మ్యాదరి కృష్ణ, నక్క రవి, ఎం రవి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ కమిటీ సభ్యులు, భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ చైర్మన్

జిల్లాలో రెడ్‌క్రాస్ సేవల విస్తరణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి



ప్రజాపక్షం/భూపాలపల్లి: భారత రెడ్‌క్రాస్ సొసైటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్, భారత రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు శివ ప్రతాప్ శుక్ల ను చైర్మన్ చల్లూరి మధు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు, డాక్టర్ శ్రీనివాస్, ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల రెడ్‌క్రాస్ చైర్మన్లు, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎంపికైన జిల్లా రెడ్‌క్రాస్ ప్రతినిధుల బాధ్యతలు, సేవా కార్యక్రమాలు, సంస్థ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా రెడ్‌క్రాస్ శాఖ సాధించిన ప్రగతిని, భవిష్యత్తులో చేపట్టనున్న సేవా కార్యక్రమాలను గవర్నర్ కు చల్లూరి మధు వివరించారు. నూతనంగా ఏర్పడిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రెడ్‌క్రాస్ సంస్థను పటిష్టమైన సేవా సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో జిల్లా రెడ్‌క్రాస్ కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపుతో పాటు భవన నిర్మాణానికి రూ.50 లక్షలకు పైగా ఆర్థిక సహకారం అందినట్లు గవర్నర్ కు వివరించారు. ఇప్పటికే భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, మొదటి అంతస్తు నిర్మాణానికి అవసరమైన సహకారం అందించడం ద్వారా జిల్లా రెడ్‌క్రాస్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అండగా నిలిచారని తెలిపారు. ప్రజలకు సేవ చేయడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా భూపాలపల్లి జిల్లా రెడ్‌క్రాస్ శాఖను మరింత బలోపేతం చేస్తామని చల్లూరి మధు తెలిపారు.

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎస్ఐరామయ్య

జిల్లా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



ప్రజాపక్షం/భూపాలపల్లి : యువత, నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఎస్సై వై రామయ్య అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం లో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై వై.రామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయం లోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని పాఠకులకు, విద్యార్థులకు సూచించారు.పుస్తక పఠన ఆవశ్యకత తెలియజేస్తూ, గ్రంథాలయాలతో తనకు ఉన్న అనుభవాలను కూడా పంచుకోవడం జరిగింది. అనంతరం పాఠకుల చేత సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి డి.రాజేంద్ర ప్రసాద్, కుసుమ కృష్ణ మోహన్, లైబ్రేరియన్ శారద, గ్రంథాలయ సిబ్బందితో పాటు సందర్శకులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

ప్రజాపక్షం/భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉండగా, కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. దళారులు గొలుసు కాంటాలతో ధాన్యాన్ని తూకం వేస్తూ రైతుల శ్రమను దోచుకుంటున్నారని, తూకాల్లో పారదర్శకత లేకపోవడం వల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే పెట్టుబడులు, కూలీ ఖర్చులు, ఎరువులు, విత్తనాల ధరల భారంతో సతమతమవుతున్న రైతులకు ధాన్యం అమ్ముకునే సమయంలోనూ అన్యాయం జరగడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర, వర్తించే బోనస్ రైతులకు అందాలంటే ప్రభుత్వ కొనుగోలు విధానం పారదర్శకంగా అమలు కావాలని రాజేందర్ డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు తెలిసినా, అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని విమర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు విక్రయించుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని, కొనుగోలు కేంద్రాలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు.

విద్యార్థుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

వెంకటాపూర్‌లో ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/ములుగు: విద్యార్థుల హక్కుల పరిరక్షణకు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి మాదిగ విద్యార్థులు ఐక్యంగా పోరాడాలని ఎంఆర్‌పిఎస్..ఎంఎస్‌పి ములుగు జిల్లా కో..ఇన్‌చార్జి కాడపాక శ్యామ్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం రామప్ప వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో మాదిగ ఫెడరేషన్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, జిల్లా ఇన్‌చార్జి చాతళ్ల రమేష్ మాదిగ పిలుపుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు బోయిని శివ మాదిగ అధ్యక్షత వహించారు. జిల్లా కోఆర్డినేటర్ కాడపాక తనుష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కాడపాక శ్యామ్ మాదిగ మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని పేర్కొన్నారు.

నూతన కమిటీ వివరాలు...

అధ్యక్షుడిగా సిరిపల్లి లక్కీ మాదిగ, ఉపాధ్యక్షుడిగా చంటి నాని మాదిగ, అధికార ప్రతినిధిగా మాస్ యశ్వంత్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కాడపాక రాహుల్ మాదిగ, కోశాధికారిగా మరాటి రాకేష్ మాదిగ, సహాయ కార్యదర్శిగా గడ్డమీది కుమారస్వామి, కార్యదర్శిగా గడ్డం అద్విక్ మాదిగ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఇనుముల జీవన్, గడ్డమీది పవన్ సాయి, వేల్పుల రక్షిత్, గడ్డమీది లక్కీ, గడ్డమీది సుశాంత్, గడ్డం వర్షా సాయి, రిషి వర్ధన్, మైస విరాట్, రాజు, రమేష్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్, ఆర్‌డిఒ, ఎంపిడిఒ కార్యాలయాల్లో ప్రజావాణి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో, హనుమకొండ, పరకాల ఆర్‌డిఒకార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

ఆరుతడి పంటలు సాగుచేయాలి

ప్రజాపక్షం / వేలేరు : ఎల్‌నినో ప్రభావం కారణంగా నీటిఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు యాసంగి సీజన్‌లో వరిసాగుకు బదులుగా ఆరుతడి పంటలు సాగుచేయాలని వేలేరు మండల వ్యవసాయశాఖ అధికారి కవిత సూచించారు.ఆరుతడి పంటలు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సబ్సిడిపై విత్తనాలు, డ్రిప్స్,స్ప్రింక్లర్లు, సోలార్ ఫెన్సింగ్ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈపథకం ఆసక్తి ఉన్న రైతులు ఈనెల 16వ తేదీ సాయంత్రంలోపు సంబంధిత వ్యవసాయ అధికారులు ఎఒ కవిత 8977744874 ,ఎఇఒలు వేలేరు రాజశేఖర్ ,ఫోన్ నెం,928103951,సోడశపల్లి నవ్య, 9281039570,పీచర విజయ్ 9281039569లను సంప్రదించాలని మండలవ్యవసాయశాఖ అధికారి కవిత సూచించారు.

25 ఎకరాల భూమిలో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు



ప్రజాపక్షం/కమలాపూర్: ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక నీటి ఎద్దడి పరిస్థితులు నెలకొన్నాయి. అందువల్ల ఈ యాసింగి సీజన్ లో వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి వేణు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆరుతడి పంటలు సాగు చేసుటటువంటి రైతులు వారి యొక్క పంట వివరాలను, విత్తన రకమును, వారికి కావాల్సిన డ్రిప్పు, స్ప్రిన్క్లర్ ను వివరాలు అన్నింటిని వ్యవసాయ విస్తీర్ణ అధికారికి తెలియజేయాలని అన్నారు. ఒక శివారులో 25 ఎకరంల భూమి కలిగినటువంటి రైతులందరూ ఒక సమూహంగా ఏర్పడినట్లయితే వారికి సోలార్ ఫెన్సింగ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దీని ద్వారా కోతుల బెడద, అడవి పందుల బెడద తప్పించుకోవడానికి అవకాశంగా ఉంటుందని అన్నారు. కావున రైతు సోదరలందరూ రబీలో వేసేటటువంటి పంటలను సంబంధిత క్లస్టర్ ఏఈవో దగ్గర తప్పనిసరిగా నమోదు చేసుకోని అవకాశాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి వేణు తెలిపారు.

మంటల్లో కాలి బూడిదైన టైలర్ షాప్



ప్రజాపక్షం/గార్ల ; గార్ల మండల కేంద్రంలో శనివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.వాంకుదోత బాలుకు చెందిన టైలర్ షాపు అర్ధరాత్రి ప్రమాదవశాత్తు మంటలు అటుకుని కాలి బూడిదయింది. షాపు కాలిపోవడంతో యజమాని కన్నీరుమున్నీరవుతున్నారు. టైలర్ బాలు చెప్పిన వివరాల ప్రకారం,ప్రతీరోజు మాదిరిగానే శనివారం సాయత్రం కూడా షాప్ మూసివేసి తను ఇంటికి వెళ్ళి, ఉదయం తిరిగి వచ్చేసరికి షాఫ్ పూర్తిగా మండల్లో కాలి బూడిద అవడం కన్నీరు పెట్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. షాపులో రెండు లక్షలకు పైగా విలువచేసే మూడు కుట్టు మిషన్ లు, ఒక జిగ్ జాగ్ మిషన్, 20 జతల బట్టలు మంటలో కాలిపోయాయని తెలిపారు. విద్యుత్ ఫాట్ ఫర్మూట్ వలనే ఫాపులోమంటలు మంటలు వచ్చి ఉంటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. సంఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్,సిఐటియూ మండల కన్వినర్ కందుసూరి శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పేదల వైద్యానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

మాజీ మంత్రి, మాజీ ఎంఎల్సీ
బస్వరాజ్ సారయ్య



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: పేదలకు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిఎంఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందని మాజీ మంత్రి, మాజీ ఎంఎల్సీ బస్వరాజ్ సారయ్య అన్నారు. ఆదివారం తన నివాసంలో 57 మంది లబ్ధిదారులకు సుమారు రూ.72లక్షల విలువైన ముఖ్యమంత్రిస సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ఆర్థికసాయం అందిస్తోందన్నారు. వైద్య ఖర్చుల కోసం సాయం కోరిన అర్హులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయంతో పాటు, అవసరమైన వారికి ఎల్ఓసిలు మంజూరు చేసి చికిత్సకు తోడ్పడుతున్నట్లు తెలిపారు. తన ఆరేళ్ల ఎంఎల్సీ పదవీకాలంలో 1500 మందికి పైగా పేదలకు సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసీల ద్వారా సహాయం అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, పిసిసి సభ్యుడు నల్ల గొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు బస్వరాజ్ శిరీష శ్రీమన్, ఎండి యాకూబ్ పాషా, దామెర సర్వేశ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, నగర మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న, మురళీధర్ గౌడ్, రాష్ట్ర మహిళా కార్యదర్శి సోమలక్ష్మి, గిరిగిరి పుష్ప, ఎండి సలీం, కుసుమ వరుణ్, భాస్వాక సదానందం, ఎల్ శ్రీనివాస్, అజీం బేగ్, నరిగే శ్రీను, రాములు బాబు, తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ ఎస్సి విభాగం చైర్మన్‌గా గణపతి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండల కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్‌గా బొట్టు గణపతిని నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు మహ్మద్ మసూద్ ప్రకటించారు. టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సూచనల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల సంక్షేమానికి కృషి చేయాలని నూతన చైర్మన్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, హరీష్, మహేందర్, ప్రకాశ్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, మహేందర్, బాలరాజు, ఆగయ్య, రవి, రాజేష్, కనకయ్య, రాజ్, మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

రూ.5116 విజయ డెయిరీ ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/బచ్చన్నపేట: పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారికుటుంబాలకు అండగా నిలుస్తున్న విజయ డెయిరీ మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంది. పాల ఉత్పత్తిదారుల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా మండలంలోని దబ్బకుంట పల్లికి చెందిన పాల ఉత్పత్తిదారుడు కందుల జనార్థన్ కుమార్తె వివాహానికి ఆదివారం రూ.5116 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ మేనేజర్ డా. నరేష్ యాదవ్, బిఎంసియు అధ్యక్షుడు జోగారెడ్డి, డైరక్టర్లు ఆం జనేయులు, మల్లేశం, రవీందర్ రెడ్డి, రామకృష్ణ, శ్రీహరి, సత్తయ్య, సంపత్‌కుమార్, ఎల్లయ్య, సూపర్‌వైజర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది ఆం జనేయులు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం పార్టీలకతీతంగా పోరాడాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను పాలకుర్తి మండల కేంద్రంలోనే ఏర్పాటుచేయాలని బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగరి మహేందర్ డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు పార్టీలకతీతంగా ఏకతాటిపైకి రావాలని కోరారు. అవసరమైతే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. స్కూల్ సాధించే వరకు పోరాటంలో ముందుంటానని తెలిపారు.

పలు శుభకార్యాలకు హాజరైన ప్రణవ్

ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంభంపాటి ప్రసాద్ ప్రసన్న లక్ష్మి దంపతుల కుమార్తె ఎంగేజ్‌మెంట్ కు మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన జక్కుల సదయ్య కుమారుడి వివాహానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, భీంపల్లి సర్పంచ్ వాసాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మాజీ ఎంపిపి మాట్ల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చేరాల రోహిత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం రాజిరెడ్డి, మనీష్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ కృష్ణమూర్తి, నాంపల్లి ప్రభాకర్, పుల్ల శోభన్ బాబు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా నిలవడమే ఎస్ఆర్ఆర్ ధ్యేయం

ప్రజాపక్షం/రాయపర్తి: పేద ప్రజలకు అండగా నిలవడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ధ్యేయమని ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన బోరిగాం అనిల్, చిలువేరు ఉప్పలయ్య, పెద్దగోని ఎల్లా గౌడ్‌లు ఇటీవల అనారోగ్యంతో హాస్పటల్‌లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరుపున ఒక్కోరికి రూ.3వేల ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, సంకినేని ఎల్లస్వామి, అనిరెడ్డి యాకుబ్ రెడ్డి, చేగురి మల్లేష్, బోరిగాం భాస్కర్, మీటుకూరి మల్లేష్, బుర్రి మంజుల, పెండోట శ్రీనివాస్, వార్డు మెంబర్ పెండోట శ్రావణి శివ, మాచర్ల రమేష్, చిలువేరు అంజయ్య, తాళ్లపెల్లి రమేష్, పెద్దగోని భాస్కర్, దుండి రాములు, చిలువేరు ఎల్లగౌడ్, గుత్తి కుమార్, బెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

22న స్వేరో ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/ నర్సంపేట : ఈ నెల 22న హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో జరగబోయే స్వేరో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి విజయవంతం చేయాలని స్వేరో నర్సంపేట పట్టణ అధ్యక్షుడుమాదాసి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ మహా సమ్మేళనా కార్యక్రమం వి జయవంతం చేయాలని నర్సంపేట పట్టణంలోని సర్వాపురంలోని 5వ వార్డులో మునిగే యాకూబ్, చిలుక కుమార్ అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరం ఆరోగ్యం ఆర్థిక ం ఆత్మగౌరవం అనే స్వేరో భావజాలంతో పాటు సా మాజిక చైతన్యాన్ని మరింత విస్తరించాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రతి స్వేరో నాయకులు, పూర్వ విద్యార్థుల సంఘాలు, కుల సంఘాల నాయకులు, బహుజనవాదులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందికొండ సంధ్యారాణి శ్రీనివాస్, బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు సంపంగి సాలయ్య, మాజీ కౌన్సిలర్ శీలం రాంబాబు, మాసాని రమేష్ స్వేరో, కొమ్ముల కరుణాకర్, వడ్డెర కాలని పెద్దమనిషి రాపోలు శ్రీను, ఎస్సీ కాలనీ పెద్దమనిషి జన్ను రాజు, ఎస్సీ కాలనీ యూత్ అధ్యక్షులు చేతల రాజేష్, దార శ్రీకాంత్, మునిగే హరీష్, బొట్ల కుమారస్వామి, మునిగే శ్రీకాంత్, యూత్ సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు
గోనె యువరాజు



ప్రజాపక్షం/ నర్సంపేట : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ఆశాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రూ. 18 వేల వేతనం, ఉద్యోగ భద్రత,పెండింగ్ వేతనాలు, ఎన్‌సిటి టార్గెట్ ను ఎత్తివేయాలని, జాబ్ చార్ట్ ప్రకారము విధులను నిర్వర్తించాలని డిమాండ్ చేశారు. వీరి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేకుంటే డిసెంబర్ 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆశలు విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు వెళ్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

డెమో కార్యక్రమంలో జయశంకర్ జిల్లా విద్యార్థులు

ప్రజాపక్షం/భూపాలపల్లి : హైదరాబాద్ కేఎంఆర్ ఫంక్షన్ హాలు గార్డెన్, ఇబ్రహింపట్నంలో పయోనీర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ వారు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ కరాటే డెమో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా షాపులీన్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొని 7 నిమిషాల 50 సెకండ్లలో 200 కిక్స్ కొట్టి ఇంటర్నేషనల్ వండర్ రికార్డు సృష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ తొలి శాసనసభాపతి, శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనచారి చేతుల మీదుగా రికార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. రికార్డ్ సృష్టించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యార్థులను మాస్టర్లు మాదాసి (శ్రీనివాస్ (కరాటే), గోసిక అశోక్ లను ముఖ్యఅతిథి మధుసూదనచారి, కార్యక్రమ నిర్వాహకులు రాజశేఖర్, నర్సింహాచారి ప్రత్యేకంగా అభినందించారు.

వాసవి సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శిగా రాపాక ఉదయ్

ప్రజాపక్షం/పాలకుర్తి: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా మండలానికి చెందిన రాపాక ఉదయ్ నియమితులయ్యారు. రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లాకు మరో కీలక అవకాశం లభించడంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాపాక ఉదయ్ నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మహంకాలి విజయ్‌కుమార్‌కు, జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, సేవా కార్యక్రమాలలో రాపాక ఉదయ్‌కు రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించడం పట్ల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. తనకు లభించిన ఈ అవకాశంతో బాధ్యత మరింత పెరిగిందని, ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతికి, వాసవి సేవాదళ్ సేవా కార్యక్రమాల విస్తరణకు అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన సోమేశ్వర్, సంతోష్‌కుమార్, శివ, ప్రసాద్‌లకు ఉదయ్ ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

ఆది జాంబవ శోభాయాత్రకు భారీగా తరలిరావాలి

ప్రజాపక్షం/రాయపర్తి: ఈ నెల 22న వరంగల్‌లో జరగబోయే ఆది జాంబవ మాదిగ మహారాజుల శోభాయాత్రకు అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని మాదిగ జాగృతి సంఘం నాయకులు గారే వెంకటస్వామి మహారాజ్, బూడిద సునీల్ మహారాజ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మహారాజుల శోభాయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి, ఎస్సి, ఎస్టీ జేఏసి సహకారంతో మాదిగల సంస్కృతిక శక్తి ప్రదర్శన చేస్తూ మాదిగలను ఐక్యం చేయడానికి చైతన్య పరచడానికి వరంగల్ జిల్లా కేంద్రంలోని పోచంమైదాన్ జంక్షన్ నుండి హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ ఆది జాంబవ మాదిగ మహారాజుల శోభాయాత్ర జరుగుతుదని అన్నారు. ఈ శోభయాత్రలో మండలంలోని మాదిగ మహారాజులు, మహారాణులు విద్యావంతులు, ఉద్యోగస్తులు, మేధావులు, విద్యార్థులు, మహిళలు కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూడిద అశోక్ మహారాజ్, ఎల్పుగొండ గణేష్ మహారాజ్, చిర్ర ఎల్లయ్య మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ పట్టణానికి చెందిన చల్లా మైబురెడ్డి..కల్పన దంపతుల చిన్న కుమారుడు కార్తీక్ రెడ్డి, పావని రెడ్డిల వివాహవేడుకకు నర్సంపేట ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎర్రగట్టు గుట్టలోని బాలాజీ గార్డెన్స్‌లో జరిగిన ఈ వేడుకలో టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ చల్లా శ్రీపాల్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, విద్యోదయ హైస్కూల్‌కు చెందిన చల్లా నాగార్జున రెడ్డి, చల్లా లక్ష్మారెడ్డి, సెయింట్ థెరిసా స్కూల్ కరస్పాండెంట్ చల్లా యాకూబ్‌రెడ్డి, చల్లా వెంకట్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ రెడ్డి చేతిలో
కీలుబొమ్మగా మారిన కవిత



ప్రజాపక్షం/గజ్వేల్ : సిఎం రేవంత్ రెడ్డి చేతిలో టిఆర్ ఎస్ చీఫ్ కవిత కీలుబొమ్మగా మారిందని, ఆయన మెప్పు, ప్యాకేజీల కోసం కేసీఆర్, హరీష్ రావులపై కవిత ఆరోపణలు చేయడం సిగ్గుచేటని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. ఆదివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ఉద్యమాలు, పోరాటాలు చేసి ప్రజల మన్ననలను పొందాలని కానీ, వ్యక్తిగత కక్షలతో కాంగ్రెస్ పార్టీ ఏజెంటుగా మారితే ప్రజలు క్షమించరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ కన్న కలలు కెసిఆర్ నిజం చేయగా, అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్ళినా కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అబద్దాల పునాదులపై ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 420 హామీలు, ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లను ప్రకటించి అమలులో విఫలం చెందినట్లు తెలిపారు. ముఖ్యంగా కవిత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చేందుకు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ప్రాజెక్టుల నిర్మాణం, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్, హరీష్ రావులు రక్తం ధారపోయగా, వారిని విమర్శిస్తే ప్రజలు క్షమించరని ఎద్దేవా చేశారు. కవితకు దమ్ము, ధైర్యం ఉంటే ప్రజా పోరాటాలు, ప్రజా ఉద్యమాలు వారి మనసును గెలవాలని, అంతేగాని రేవంత్ రెడ్డి ఇచ్చే ప్యాకేజీల కోసం అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేయొద్దని హితవు పలికారు. 13 ఏండ్ల నరేంద్ర మోడీ పాలనలో రూ 200 లక్షల కోట్ల అప్పు చేసిన బిజెపి ప్రభుత్వం ఏ అభివృద్ధికి ఖర్చు పెట్టిందో చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి 3 ఏండ్లలో రూ 5 లక్షల కోట్ల అప్పుచేసి పక్కదారి పట్టించినట్లు విమర్శించారు. ప్రజా జీవితంలో డబ్బు శాశ్వతం కాదని, కెసిఆర్ కు ప్రజలలో ఉన్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక ఆధారాలు, రుజువులు లేకుండా అబద్దాల విమర్శలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా కవిత జ్ఞానం తెచ్చుకొని నిజాలు మాట్లాడాలని వివరించగా, అనంతరం ఆయా పార్టీలకు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నేతలు ఖాజా విరాసత్ అలీ, గంగిశెట్టి రవీందర్, జకీయుద్దీన్, ఉపేందర్ రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, పరుశరాములు, హైదర్ పటేల్, కామల్ల భూమయ్య, శ్రీనివాస్ రెడ్డి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రమేష్ గుప్తను సత్కరించిన



ప్రజాపక్షం/గజ్వేల్ : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్‌గా జిల్లా రమేష్ గుప్త నియమితులైన సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ముందుకు సాగాలని ఎంపీ రఘునందన్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేతలు శంకర్ ముదిరాజ్, గాడిపల్లి భాస్కర్, మనోహర్ యాదవ్, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ

ప్రజాపక్షం/కొండపాక : కొండపాక మండలం దుద్దెడ టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. వరుసగా రెండు రోజులు సెలవులు రావడం తో పాటు శుభకార్యాలు ఉండడంతో అదివారం ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు సిద్దిపేట నుంచి హైదరాబాద్ వైపు, హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపు వాహనాల సంఖ్య పెరిగింది.టోల్ ప్లాజా సిబ్బంది తగు చర్యలు తీసుకున్నప్పటికీ కొద్ది సేపు వాహనాలు అగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వార్డు మెంబర్ల ఫోరం కమిటీ ఏకగ్రీవం

ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జూపల్లి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ధూల్మిట్ట మండల వార్డు మెంబర్ల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా నాచగోని పూర్ణచందర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎనగందుల యాదగిరి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా పేరం బాలరాజు, ఇస్లావత్ కీమా, జాటోతు రవి, దాసరి మనోజ్, గుండె అనూష కిరణ్, ధరావత్ జబ్బర్ లాల్ ఎన్నికయ్యారు. సలహాదారులు సిరిగిరి శ్రీనివాస్, తుషాలపురం బాలయ్య నియమితులయ్యారు. నాతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు రాష్ట్ర, జిల్లా వార్డు మెంబర్ల ఫోరం నాయకులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

ఏడుపాయల దుర్గమ్మ దర్శనం... భక్తుల తన్మయత్వం



ప్రజాపక్షం/పాపన్నపేట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థివ శర్మ, మురళీ శర్మ, రాజశేఖర్ శర్మ, రాము శర్మలు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించిన అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుండి నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మంజీరాలో పుణ్యస్నానమాచరించి అమ్మ దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల్ల మధ్య బోనాలు, ఓడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వనదుర్గమ్మా, దీవించమ్మా, అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

యాసంగి సాగులో పంటల మార్పిడిపై దృష్టి సారించాలి



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం కారణంగా లోటు వర్షపాతం నమోదైనందున భూగర్భ జలమట్టాలు తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల పార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి వసంత రావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో వరికి బదులు ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ప్రతి గ్రామంలో వరి సాగు విస్తీర్ణం తగ్గించి పప్పుధాన్యాలు, నూనేగింజలు, చీరుధాన్యాలు, కూరగాయాలు, జొన్న, ఉద్యాన, ఆయిల్ ఫామ్ పంటల సాగు చేయాలని కోరారు. రైతులు తమ భూముల స్వభావం, నీటి లభ్యతను బట్టి శనగ, కంది, పెసర, మినుము, పొద్దుతిరుగుడు, నువ్వులు, వేరుశనగ తదితర పంటల సాగును ఎంచుకోవాలన్నారు. అలాగే యాసంగిలో సాగు చేసే పంట రకం, పంట విస్తీర్ణం పంట మార్పిడికి కావలసిన సదుపాయాలు తదితర వివరాలను గ్రామాలలో సంబంధిత వ్యవసాయ విస్తర్ణ అధికారులు సేకరించి క్రాప్‌డేటా పోర్టల్ లో రైతు వారీగా నమోదు చేయనున్నట్లు తెలిపారు. నెటి నుండి రైతు వారిగా వివరాల నమోదు పక్రీయను ప్రారంభించి పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ పింఛన్లు ఇచ్చాకే అడుగు పెట్టు.. సిఎం సభ పేరిట పింఛన్లు హంగామా



ప్రజాపక్షం/ సిద్దిపేట : ఈనెల 19న సిఎం రేవంత్ రెడ్డి సభ నేపథ్యంలో సిద్దిపేట బల్దియా అధికారులు ఆఘమేఘాల మీద పింఛన్ల పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని, ఇప్పుడు ఇచ్చే కొత్త పింఛన్లు ఇటీవల రీ వేరిఫికేషన్ పేరిట తొలగించి తిరిగి వాటిని కొత్తగా ఇస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం షో చేస్తోందని పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి అన్నారు. .ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు..ఇటివల సిద్దిపేట మున్సిపాలిటీ అధికారులు రీ వేరిఫికేషన్, వేలిముద్రల పేరిట సర్వే చేసినట్లు వాటిలో చనిపోయిన, అనర్హులుగా ఉన్నారని 850పింఛన్లు తీసివేసినట్లు ఆరోపించారు. వాటిని సిఎం సిద్దిపేట సభ దృష్టిలో పెట్టుకుని కొత్తవారికి ఇస్తున్నట్లు 850మందికి ఆఘమేఘాల మీద ఇస్తున్నారని ఆరోపించారు. పేద ప్రజలకు అండగా ఉండాలని కేసీఆర్ ఆసరా పథకం అమలు చేసి లక్షలాది పింఛన్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మూడేండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఫించన్ ఇవ్వలేదని ఆరోపించారు.
సిద్దిపేటలో సిఎం సభ సందర్భంగా ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకం అడుతుందని విమర్శించారు.అందుకే 850 కొత్త పింఛన్లు ఇస్తున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ హయాంలో సిద్దిపేట మున్సిపాలిటీ లో మొత్తము13700 పింఛన్లు ఉన్నాయని, అవే సంఖ్య ఇప్పుడు కూడా ఉందని కాంగ్రెస్ ఇచ్చింది ఒక్క పింఛన్ లేదన్నారు..36నెలలుగా పింఛన్లు లేవన్నారు. వృద్ధ్యాప్యా బీడీ పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సిద్దిపేట పట్టణంలో 1200 దరఖాస్తులు ఆన్లైన్ లో పెండింగ్ లో ఉన్నాయని. ముందు వాటిని మంజూరు చేయాలని కోరారు. కొర్రీలు పెట్టి ప్రభుత్వం అర్హులైన వారందరికీ పింఛన్లు ఇవ్వకుండా చేస్తుందన్నారు ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు నాగరాజు రెడ్డి, సాయి కుమార్, మోహిజ్, నాయకులు శ్రీనివాస్, ఇర్షద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

నల్లపోచమ్మ బోనాల పండుగలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి బోనాల పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో,పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యత,సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. బోనాల పండుగ నిర్వహణ,ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారంగా 15వేల రూపాయలు ఆర్థిక విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక రత్న అవార్డు అందుకున్న మరాఠి కృష్ణామూర్తి



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: కార్మిక రత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపధ్యక్షులు,మునిగడప గ్రామానికి చెందిన మరాఠి కృష్ణామూర్తి ఆదివారం డిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా కార్మిక రత్న అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన కార్మిక నేషనల్ అవార్డు అందుకోవడం తన జీవితంలో మరుపురాని ఓ ఘట్టంగా మిగలనున్నదని అన్నారు.

జిల్లా సైన్స్ అధికారిగా రాజమౌళి.. మిత్రుల ఆత్మీయ సన్మానం



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : చదువుకున్న జిల్లాకే సైన్స్ అధికారిగా ఒకరైతే, చదువుకున్న పాఠశాలలోనే ప్రధానోపాధ్యాయుడిగా మరో మిత్రుడు బాధ్యతలు చేపట్టడం పూర్వ విద్యార్థుల్లో ఆనందాన్ని నింపింది. ధూల్మిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1992 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు, తమ సహచరులు అయిన పబ్బోజు రాజమౌళి సిద్దిపేట జిల్లా సైన్స్ అధికారిగా నియమితులు కాగ, చిలుక వెంకటయ్య ధూల్మిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా మరియు కాంప్లెక్స్ ఎచ్ఎంగా బాధ్యతలు స్వీకరించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఆదివారం ధూల్మిట్ట మండల కేంద్రంలో ఇద్దరిని ఆత్మీయంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఒక్కపుడు ఆదే పాఠశాలలో కలసి చదువుకున్న తమ మిత్రులు, అదే జిల్లాకు డిఎస్ఓ (జిల్లా సైన్స్ అధికారి) గా ఒకరు, పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా మరోకరు బాధ్యతలు తీసుకోవడం పట్ల గర్వంగా, ఎంతో సంతోషంగా ఉందని 1992 బాచ్ మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 1992 బ్యాచ్ సభ్యులు గ్రామ సర్పంచ్ గునుకుల జగన్ మోహన్ రెడ్డి, బైరాన్‌పల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కొలుపుల రాములు, నాచగోని రాజలింగం, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి బిక్షపతి, దాసరి నర్సింహులు, ధూల్మిట్ట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గిరి సురేందర్ రెడ్డి, కొల సత్తయ్య, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కనుకలింగం, ఉపేందర్, ధూల్మిట్ట వార్డు సభ్యులు కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

మధురమైన జ్ఞాపకాలు మరువలేని స్నేహబంధాలు

రామప్పలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) : ప్రసిద్ధి గాంచిన, యునెస్కో గుర్తింపు పొందిన చారిత్రక రామప్ప ఆలయ ప్రాంగణంలో మండలంలోని నల్లగుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి 1990–1991 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పవిత్రమైన కార్తీక మాసంలో ప్రముఖ శైవ క్షేత్రమైన రామప్ప దేవాలయం వేదిక కావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. శ్రీ రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు గావించి తదుపరి వారి మధుర స్మృతులను రామప్ప గార్డెన్ లో నెమరు వేసుకుంటూ ఆహ్లాదంగా గడిపారు.చదువుకున్న పాఠశాల రోజులు వేరు నేటి జీవిత ప్రయాణాలు వేరు కానీ మన మధ్య ఉన్న స్నేహబంధం మాత్రం ఎప్పటికీ ఒక్కటేనని, 36 సంవత్సరాల కాలం గడిచినా, మనసులోని బాల్య జ్ఞాపకాలు చెరిగిపోలేదని, ఆనాటి నవ్వులు, ఆటలు, అల్లరి, స్నేహాలు మళ్లీ ఒక్కచోట కలుసుకున్నాయని చెబుకున్నారు. వయసు పెరిగినా స్నేహానికి వయసు లేదు. దూరాలు పెరిగినా మనసుల మధ్య దూరం లేదని,ఈ అపూర్వ కలయిక మన జీవితాల్లో మధురమైన జ్ఞాపకంగా, మరపురాని అనుభూతిగా నిలిచిపోవాలని కోరుకుంటూమన స్నేహం చిరకాలం వర్ధిల్లాలి! అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు అభినందనలు తెలుపుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులు, ప్రైవేటు ఉద్యోగులు రైతు లు అన్ని రంగాల వారు బ్యాచ్ లో ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులు, ప్రైవేటు ఉద్యోగులు రైతులు అన్ని రంగాల వారు బ్యాచ్ లో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఇరిగేషన్ డి ఈ ఈ భుక్యా రాజు, ప్రధానోపాధ్యాయులు కొమురవెల్లి ఏకాంబరం, వేణు, వీరగొని రాజయ్య, రాజకీయ ప్రముఖులు మండల శ్రీ ధర్ రెడ్డి, లక్ష్మీ దేవి పేట ఉపసర్పంచ్ కొండ తిరుపతి, జర్నలిస్టులు పిల్లలమర్రి శివ, రాము పూర్వ విద్యార్థులు చిన్నబోయిన కుమార్, శ్యామ్, సరిత, రమ, పద్మ, మంజుల, పుష్పమాల, రమణమ్మ, సుమారు 45 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు..కాంగ్రెస్ నుండి దినేష్ సస్పెన్షన్

ప్రజాపక్షం/నెక్కొండ : సోషల్ మీడియా వేదికగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుద్య తిరుమల్ చౌహాన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొంగరి దినేష్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుద్య తిరుమల్ చౌహాన్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇకపై దినేష్ కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం ఉండదని, పార్టీ వాట్సాప్ గ్రూపుల నుండి కూడా తొలగించను న్నట్లు వెల్లడించారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎవరిపైనైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా సోమలక్ష్మి

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : వరంగల్ 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన సోమలక్ష్మి తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ మంత్రి, మాజీ ఎంఎల్సి బస్వరాజ్ సారయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. గత నాలుగేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న సోమలక్ష్మి వరంగల్ తూర్పు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి చురుకుగా పనిచేశారు. ఆమె సేవలను గుర్తించిన పార్టీ నాయకత్వం రాష్ట్ర మహిళా కార్యదర్శిగా అవకాశం కల్పించింది. ఈ నియామకానికి మాజీ మంత్రి బస్వరాజ్ సారయ్య, డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టిపిసిసి సభ్యుడు నల్లగొండ రమేష్ సహకరించారు. ఈ సందర్భంగా సోమలక్ష్మి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నల్ల గొండ రమేష్, మహమ్మద్ అయూబ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, నాయకులు గోరంట్ల రాజు, గిరిగిరి పుష్ప, మురళీమోహన్, జన్ను రవి, జన్ను వివేక్, జన్ను వినయ్, తదితరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

సకల కళల సంబరాలను ప్రారంభించిన మల్లేశం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ పట్టణం స్థానిక పబ్లిక్ గార్డెన్ లోని పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ మరియు జెబి కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో చాచా నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం పురస్కరించుకుని సకల కళల సంబరాల జాతరలో భాగంగా ఓరుగల్లు చిల్డ్రన్స్ అవార్డ్స్ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు, కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మాట్లాడుతూ జేబి సొసైటీ నగరంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి కళాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారుల ప్రతిభను వెలికి తీసి అవార్డులు అందజేయడం అభినందనీయమని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ నిర్వాహకులు జడల శివ, జడల హరిత, రోజారాణి, చందన, బిక్షపతి, పాల్గొన్నారు.

కొత్త పింఛన్లతో పేదల గడపకు భరోసా...

ప్రజాపక్షం/నెక్కొండ : సామాజిక భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం మంజూరు చేసిన నూతన చేయూత పింఛన్ల పంపిణీకి నెక్కొండలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఈ నెల 16న నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవ రెడ్డి అందజేయనున్నారు. మండల కేంద్రంలో ఉదయం 11 గంటలకు కార్యక్రమం జరగనుంది. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



షైన్ స్కాలర్షిప్ టెస్ట్ కు అనూహ్య స్పందన

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : షైన్ జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన షైన్ స్కాలర్షిప్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఎస్‌సెట్) విజయవంతంగా జరిగింది. ఈ పరీక్షకు దాదాపు 2,140 మందికిపైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడంతో పరీక్షా కేంద్రం సందడిగా మారింది. పరీక్షను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించామని కళాశాలల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ స్కాలర్షిప్ పరీక్షను నిర్వహించినట్లు తెలిపారు.పరీక్షలో ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. పరీక్షకు హాజరైన విద్యార్థులందరికి, వారికి సహకరించిన తల్లిదండ్రులకు షైన్ యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తోందని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే షైన్ విద్యాసంస్థల ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధి కొరకు మరిన్ని విద్యా కార్యక్రమాలు చేపడతామని ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు.



ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి



ఉద్యమకారుల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి డిమాండ్

ప్రజాపక్షం/పరకాల : తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని పరకాల మండలం ఉద్యమకారుల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమల్ల రవికుమార్ చేపట్టిన తెలంగాణ అమరుల కుటుంబాల ఓదార్పు యాత్రకు సంఘీభావంగా పరకాల నుండి పెద్ద ఎత్తున ఉద్యమకారులు బయలుదేరారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇల్లు , ఇంటి స్థలం తో పాటు పెన్షన్ పథకాన్ని వర్తింప చేస్తారని చెప్పారని ఆయన గుర్తు చేశారు. ఎంతో మంది ఉద్యమకారులు సర్వసం కోల్పోయారని వారిలో ఆ ప్రకటన ఆత్మస్థైర్యాన్ని నింపిందని రమేష్ అన్నారు. తెలంగాణలోని ఉద్యమకారులు తమ కుటుంబాలను ప్రాణాలను లెక్కచేయకుండా ముందుకు సాగారని రమేష్ అన్నారు. పరకాల నుండి తెలంగాణ ఉద్యమకారులు మలిదశ లో పనిచేసిన అనేక మంది పాల్గొన్నట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంచ రమేష్ పోచారం మాది సర్పంచ్ కొనమల్ల పాపయ్య సీనియర్ ఉద్యమకారులు సదానందం మహ్మద్ ముస్తఫా అక్బర్ బాషా బిక్షపతి తో పాటు పలువురు పాల్గొన్నారు.

మినీ స్టేడియంలో విద్యుత్ లైట్ల ఏర్పాటు



ప్రజాపక్షం/నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని మినీ స్టేడియంలో విద్యుత్ లైట్ల ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, మాజీ ఫ్లోర్ లీడర్, డిసిసి ఉపాధ్యక్షులు వేముల సంధ్యా సాంబయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ స్టేడియంలో గత కొంతకాలం క్రితం సోలార్ లైట్ల బ్యాటరీలు పాడైపోగా లైట్లు వెలగడం లేదని, అందువల్ల ఉదయం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు వాకింగ్ (పాదచారులకు), క్రీడలు ఆడే విద్యార్థులకు చీకటితో ఇబ్బందులు కలుగుతున్నాయని మున్సిపల్ కమిషనర్, ఏఈ చంద్ర మౌళి లకు తెలియజేయడంతో ఆదివారం ఉదయం 300 మీటర్ల వైరు దాదాపు పది లైట్లను పాత సోలార్ స్టాండ్లతో పాటు ఇతర విద్యుత్ స్తంభాలకు అమర్చి పాదచారులకు, క్రీడాకారులకు విద్యుత్ వెలుగులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండెం రతన్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, విద్యార్థి సంఘం అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, సీనియర్ నాయకులు మందరాజు గౌడ్, వాకర్స్ గన్నారం క్రాంతికుమార్, కుంట మల్ల అరవింద్ కుమార్, మున్సిపల్ సిబ్బంది గంట రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/రాయపర్తి : ఈ నెల 22న హనుమకొండలోని కాళోజీ కళా క్షేత్రంలో జరుగుతున్న స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నాయకులు చిలుముల కృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని కేశవపురం గ్రామంలో స్వేరో ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశయాలకు అనుగుణంగా అక్షరం, ఆర్థికం, ఆరోగ్యం, ఆత్మగౌరవం అనే నినాదంతో స్వేరో నెట్‌వర్క్ ఏర్పడిందని అన్నారు. ఈ నెట్‌వర్క్ ద్వారా పేదరికంలో మగ్గిపోతున్న ఎంతో మంది విద్యార్థులలో ఆత్మ నూన్యత భావాన్ని పోగొట్టి ఆకాశమే హద్దుగా ఆలోచించి విజయాలు సాధించాలని వారిలో స్ఫూర్తి నింపిందని తెలిపారు. స్వేరో నెట్‌వర్క్ ద్వారా మీ విజయాలు సాధించాలనే లక్ష్యంతో ఈ నెల 22న హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో స్వేరో ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొంటున్నారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిలుముల్ల యాకయ్య, నల్లబెల్లి జిపిఓ చిలుముల్ల ఆరోగ్యం, కానిస్టేబుల్ చిలుముల్లు రాజు, మెరుగు సందీప్, చిలుముల కుమార్, తూల బాబు, జోగు నాగరాజు, చిలుముల్ల ఎల్లస్వామి, చిలుముల శోభన్, బాబు, తుళ్ళ అశోక్, పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

ప్రజాపక్షం/గజ్వేల్ : రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సెట్విన్ సంస్థ, తంజిముల్ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో 200 మంది మైనార్టీ మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వగా, వారికి మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మథిన్ తో కలిసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మైనార్టీలకు త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఇందిరమ్మ మైనారిటీ మహిళ పథకం కింద కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. పేద మైనార్టీ కుటుంబాల అభ్యున్నతిని



దృష్టిలో పెట్టుకొని కుట్టు శిక్షణ ఇవ్వడం హర్షనీయమని అభినందించారు. అలాగే మైనారిటీ కుటుంబాలు విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ఆ దిశగా దృష్టి పెట్టాలని, తద్వారా సమాజంలో గౌరవంగా జీవించవచ్చని తెలిపారు. అలాగే ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంలోతో మైనార్టీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా గుర్తించి అధికారికంగా నిర్వహించినట్లు గుర్తు చేశారు. అయితే గజ్వేల్ పరిధిలోని మైనార్టీల అభ్యున్నతికి తన వంతు పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత నాయిని యాదగిరి, మాజీ అధ్యక్షులు సాజిద్ బేగ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు సమీర్, డైరెక్టర్ డాక్టర్ వహీద్, నేతలు కొండల్ రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, సబ్బని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం / వేలేరు : మాదిగ విద్యార్థులు విజ్ఞానం, వివేకం, వికాసంలో ముందుండాలని ఎంఆర్పిఎస్ హనుమకొండ జిల్లా కోఇన్చార్జ్ తడుగుల విజయ్ కుమార్ మాదిగ పిలుపినిచ్చారు. ఆదివారం వేలేరు మండలకేంద్రంలో నిర్వహించిన ఎంఎస్ఎఫ్ మండల సదస్సులో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల ప్రకాష్, ప్రధానకార్యదర్శిగా మేక రవితేజ, అధికారప్రతినిధిగా తాండూరి సాయితేజ, ఎన్నికయ్యారు. ఉపఅధ్యక్షులుగా అక్కల శశాంక్, మేక మధూకర్, అక్కల రాఘవేంద్ర, సహాయ కార్యదర్శులుగా మోతె గణేష్, కొయ్యడ సాత్విక్, గొర్రె లోకేష్, కనుకం అక్షిత్, జోగు వేణు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో మండలంఇచార్జ్ బొడ్డు శాంతిసాగర్, అధ్యక్షులు రామంచయేసు, జిల్లా నాయకులు కనుకం రాజయ్య, అక్కల శంకర్, జోగు మల్లయ్య, మోతె కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిర్సా ముండ జయంతి

ప్రజా పక్షం/బోథ్ : బోథ్ మండల కేంద్రం లో భగవాన్ బీర్ష్ముండా జయంతిని ఆదివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈసందర్భంగా న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడుతు నేడు మనం భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతిరూపమైన భగవాన్ బిర్సా ముండా 151వ జయంతిని జనజాతీయ దివస్ ను ఘనంగా జరుపుకుంటున్నాము అని అన్నారు.ఆయన ప్రజల కోసం చేసిన సేవలను గుర్తించి ప్రజలు ఆయన్ని ధర్తీ ఆబా (భూమి తండ్రి) అని పిలుచుకున్నారు. ఆయన ఆశయాలైన స్వేచ్ఛ, న్యాయం సమానత్వం కోసం మనమంతా కృషి చేద్దాం అని తెలిపారు. భగవాన్ బిర్సా ముండా ఆశయాలాను ముందుకు తీసుకెళదామని పిలుపునిచ్చారు. భూమన్న మాడవి లాలు రామ్ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల బాలికల ప్రధానోపాధ్యాయులు ఆత్రం శంకర్,కర్త్వాడ సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావు, అందుర్ సర్పంచ్ పెందోర్ పృథ్వీ రాజ్, పిప్పల్దారి సర్పంచ్ మెస్రం కృష్ణ, నాయకపు సంఘం నాయకులు రామేల్లి భోజన్న,కుర్మే రాజన్న,కనక అమృత్ రావు, మహిళా సంఘం నాయకురాలు ఆత్రం సుశీల, నైతం వనిత, పట్నాపూర్ పటేల్, తొడసం నిలకంట్, తొడసం గోపాల్, మంగరపు మహేష్, చింతగూడ పటేల్ గోడం రమేష్ మరియు వివిధ గ్రామాల పటేల్ లు, ప్రజలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

ప్రజాపక్షం/శివ్వంపేట : మండల కేంద్రమైన శివ్వంపేటలోని పురాతన శ్రీకొదండ రామాలంలో ఆదివారం ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. అమ్మవారి ఉపాసులు శాస్తుల లక్ష్మి వెంకటేశ్వరశర్మ దంపతుల సూచనలతో ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించడం జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణల మధ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలకు మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్గుప్తా ముఖ్య అతిథిగా హాజరుకావడం జరిగింది. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్గుప్తా తనవంతు సహాయంగా రూ. 21వేలు



విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేశ్, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్గౌడ్, పయనం యాదగిరి, దొడ్ల అశోక్, కల్లూరి రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పాఠకులతో ముఖాముఖి...



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రెండో రోజు పుస్తక ప్రదర్శన,పాఠకులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్ని రకాల పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అవకాశాలు లేవనే సాకుతో వెనుకడుగు వేయకుండా,అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. కాలాన్ని వృథా చేస్తే అవకాశాలు చేజారుతాయని,ప్రతి నిమిషాన్ని చదువుకు కేటాయించినప్పుడే ఉన్నత ఉద్యోగాల కల సాకారమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు,గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అరికెల మాజీ సర్పంచ్ మాలోత్ మాన్ సింగ్ మృతి

ప్రజాపక్షం/పాపన్నపేట: ఉమ్మడి అరికెల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మాలోత్ మాన్ సింగ్ శనివారం రాత్రి తుది శ్వాస వదిలారు. ఆయన మృతితో స్వగ్రామైన డాక్యా తాండ తో పాటు అరికెల పరిధిలోని ఎనిమిది గిరిజన తండాలలో విషాదఛాయలు అలుము కున్నాయి. ఉమ్మడి ఆర్కెల గ్రామ పంచాయతీ పరిధిలో ఎనిమిది తండాలు ఉండేవి. ఆయన హాయంలో ఆర్కెల తో పాటు గిరిజన తండాలకి అభివృద్ధికి చాలా కృషి చేశారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి హయంలో ఆయన సర్పంచ్ గా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని మారుమూల ప్రాంతమైన అరికెల గ్రామానికి రావడంతో ప్రత్యేక సంచరించుకుంది. ముఖ్యమంత్రి రావడంతో ప్రత్యేక నిధులతో గిరిజన తండాలను ఆయన హయంలో అభివృద్ధి బాటలో నడిపించారని స్థానిక నాయకులు గుర్తు చేశారు. ఆయన మృతి పట్ల మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, డాక్యతాండ సర్పంచ్ స్వప్న హీరలాల్, తాజా మాజీ ఎంపీటీసీ మౌనిక రాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్, నాయకులు శివ, సంతోష్, సురేష్, వివిధ పార్టీల నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నేత కల్వకుంట వంశీదర్రావు

ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపల్లి హనుమాన్ గుడి వద్ద బొలు శివాణి కిరాణా కొట్టు నడపుకుంటు జీవనం సాగిస్తుండగా ప్రమాదవశాత్తు దీపావళీ రోజున కిరాణా కొట్టు దగ్ధమై సమారు 3లక్షల నష్టం వాటిల్లింది. ఈవిషయాన్ని తెలుసుకున్న కెవిర్ ఫౌండేషన్ ట్రస్టు చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత వంశీదర్రావు శనివారం సంఘటన స్థలాన్ని పరామర్శించి బాధితులను ఓదార్చారు. ప్రమాదం ఏలా జరిగిందో వారిని అడిగితెలుసుకున్నారు. ఆనంతరం కిరాణాషాపు పునర్నిర్మాణానికి సహాకరిస్తానని వారికి భరోసా నిచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిఆర్ ట్రస్టు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కన్న తల్లిని వేధించిన కుమారుడి అరెస్ట్

ప్రజాపక్షం/నిజాంపేట : కుటుంబ ఆర్థిక, సంసార సమస్యల పేరుతో కన్నతల్లి లక్ష్మిని వేధిస్తూ, దాడికి పాల్పడుతున్న కుమ్మరి పోచయ్యను నిజాంపేట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. బాధితురాలు ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ అనంతరం నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులను వేధించినా, వారిపై దాడులకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

దుర్గానగర్ ఇంటి దొంగతనం కేసులో మరో నిందితుడు అరెస్ట్

ప్రజాపక్షం/మావల: మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గానగర్లో 2025 మే 8న శ్రీనివాస్ ఇంట్లో జరిగిన రూ.3.55లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాల చోరీ కేసులో మరో నిందితుడు రన్మల్లె గజానంద్ అయియాస్ కరణ్(22)ను ఆదివారం అరెస్ట్ చేసినట్లు మావల సీఐ బి.డి.ప్రేమ్ కుమార్ తెలిపారు. నిందితుడి పద్ద నుండి ఇనుప రాడ్ను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడు అమ్ముకోసం గాలిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

మూణ్ణాళ్ల ముచ్చటగా ఆశ్రమ పాఠశాలల సోలార్ కంచె



ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండలంలోని లక్కంపూర్, కుంటాల ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల్లో కోతుల బెడద నివారణకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ కంచె మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది. కాంట్రాక్టర్ నాణ్యతలేని, సాధారణ వ్యవసాయ తీగలు వాడటంతో ఎక్కడికక్కడ తెగిపోయి నిరుపయోగంగా మారింది. మళ్లీ కోతుల బెడద పెరిగిందని, ప్రజాధనం వృధా చేసిన వారిపై చర్యలు తీసుకుని నాణ్యమైన కంచె ఏర్పాటు చేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/భీమ్గల్ : మున్సిపల్ అవుట్సోర్సింగ్ యూనియన్ సమావేశం ఆదివారం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. అధ్యక్షులుగా గుర్రం విజయ్, ఉపాధ్యక్షులుగా పత్రి బాల, బచ్చలవారి భాగవ్వ, పత్రి సాయమ్మ, ప్రధాన కార్యదర్శిగా బేల్దారి భూమన్న, కాకి కిషన్, క్యాషియర్గా బచ్చలవారి కాళిదాస్, సలహాదారులుగా ఓంకార్, నవీన్, విజయ, విశ్వనాథ్, రాజారాం, ప్రవీన్, పోసాని, లక్ష్మీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి , అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమానికి ఐక్యంగా కృషి చేస్తామన్నారు. సమావేవంలో హరీష్, రఘు, దివ్య, మనోహర్, భాస్కర్, మధు, దశ, సునీత, తార, మహేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మందమర్రిలో.. ప్రత్యేక ఆయుర్వేద వైద్య శిబిరం



ప్రజాపక్షం / మందమర్రిః పట్టణ ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలను అందించేందుకు మంగళవారం మందమర్రిలోని సిఇఆర్ క్లబ్లో ప్రత్యేక ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్కు చెందిన మాతా రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరానికి డాక్టర్ విశ్వనాథ మహర్షి హాజరై రోగులకు వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని వివరించారు. గతంలో ఈ శిబిరంలో వైద్య సేవలు పొందిన వారితో పాటు, కొత్తగా ఆయుర్వేద వైద్యం పొందాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

ఏడుపాయల దుర్గమ్మ దర్శనం.. భక్తుల తన్మయత్వం

ప్రజాపక్షం/పాపన్నపేట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థివ శర్మ, మురళీ శర్మ, రాజశేఖర్ శర్మ, రాము శర్మలు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించిన అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుండి నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మంజీరాలో పుణ్యస్నానమాచరించి అమ్మ దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు.